RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 258 బుధవారం, ఫిబ్రవరి 04 2026, పేజీలు - 8 వెల : 3/-




# అమెరికాతో వాణిజ్య ఒప్పందం

# ఈ శతాబ్దపు అతిపెద్ద డీల్

- ఎన్డీయే ఎంపీలతో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ
- అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం గురించి వివరణ
- అమెరికా వస్తువులపై సున్నా సుంకాలు ఉంటాయన్న ట్రంప్



ఢిల్లీ, ఫిబ్రవరి 03: అమెరికా-భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందానికి(×అంఋ ఖూ ˉత్ఘుంవ ౧ముశ్రీ) అంగీకారం కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇకపై భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 18 శాతానికి తగ్గాయి. ఈ విషయంలో దక్షిణాసియాలోని పొరుగుదేశాల కంటే మన దేశమే పైచేయి సాధించినట్లయింది. బంగ్లాదేశ్, శ్రీలంకపై టారిఫ్‌లు 20 శాతం కాగా.. పాకిస్థాన్‌పై 19 శాతం, చైనాపై 34 శాతం వరకు సుంకాలు ఉన్నాయి. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు.ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ హాస్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు.

## మేడారం జాతర విజయవంతం



హైదరాబాద్, ఫిబ్రవరి 03: ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంతమైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## గురుకులాలు విద్యా నిలయాలా..?

## విషసర్పాలకు ఆవాసాలా..?

- విద్యార్థిని పూర్తి బాధ్యత రేవంత్‌దే : హరీష్ రావు



మహబూబాబాద్ జిలా: ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల సంగతి దేవుడెరుగు.. ఉన్న గురుకులాల పరిస్థితి అధ్వాన్నం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పాము కాటుకు గురై ఆస్పత్రిలో చేరిన గురుకుల విద్యార్థిని ప్రాణానికి పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గురుకులంలో ఇంటర్ విద్యార్థిని అశ్మిత పాముకాటుకు గురై మృత్యువుతో పోరాడుతుందన్న ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించారు. విద్యార్థిని పాము కాటుకు గురైన వార్త తనను ఎంతో కలిచివేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి గారు మీ పాలనలో గురుకులాలు విద్యా నిలయాలా..? లేదంటే విషసర్పాలకు ఆవాసాలా..? అని హరీష్ రావు ప్రశ్నించారు.సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా ఇది మీ పరిపాలనా వైఫల్యం కాదా...? రూ.20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అని చెబుతూ రంగుల లోకం చూపిస్తూ గురుకులాలను మీరు గాలికి వదిలేయడం సిగ్గుచేటన్నారు. గురుకులాల్లో పిచ్చి మొక్కలు తొలగించే దిక్కులేదు. చిమ్మచీకట్లో లైట్లు వేసే నాథుడు లేదు. అపరిశుభ్రత కారణంగా గురుకులాల్లో నేడు కుక్కకాట్లు, పాము కాట్లు సర్వసాధారణంగా మారిపోవడం అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు.గురుకుల బిడ్డలకు కడుపునిండా తిండి లేదు.. ప్రాణాలకు రక్షణ లేదన్నారు. సీఎం హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి విదేశాల్లో ఫొటోలకు పోజులిస్తే ఇక్కడ పేద విద్యార్థులు ఆస్పత్రి పాలై కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు చదువుకోవడానికి వెళ్తున్నారా..? లేక చావుతో పోరాడేందుకు వెళ్తున్నారా..? అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి పతనమవుతున్న గురుకులాలను కాపాడాలి. రాజకీయ కక్షసాధింపుల మీదున్న శ్రద్ధలో కొంతైనా పేద పిల్లల బతుకుపై పెట్టండని విజ్ఞప్తి చేశారు.

## రైల్వే హబ్ గా హైదరాబాద్

## పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు



హైదరాబాద్ : ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బడ్జెట్ సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్‌లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు.పీఎంఏవై కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు : ప్రతి జిల్లాకు బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని వివరించారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెట్ అంటే ఉచితాలు ప్రవేశపెట్టడమే అనే విధంగా ఆలోచిస్తున్నారు. కానీ ఈ ఏడాది బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా దేశంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం, బావితరాల భవిష్యత్ కోసం, 2047లో భారతదేశం ఒక అభివృద్ధి చేసిన దేశంగా పరివర్తన చెందేందుకు వేస్తున్న మరో అడుగు ఈ సంవత్సరం బడ్జెట్. హైదరాబాద్?కు రైల్వే ఉండటం వల్ల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి"- కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి

## కేబినెట్ నిర్ణయం ఉంటే చాలు

### - గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై సుప్రీంకోర్టు క్లారిటీ



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తివేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు. అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటిషన్‌తో జత చేస్తూ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. ఈ తీర్పుతో అజారుద్దీన్, కోదండరాం నియామకానికి దాదాపు అడ్డంకి తొలగినట్లే.

## నిరుద్యోగులను నమ్మించి నయవంచన



హైదరాబాద్, ఫిబ్రవరి 3: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.కేటీఆర్ ట్వీట్.మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు.జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు.సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

### - మున్సిపల్ ఎన్నికలు, రాజకీయ పరిణామాలపై చర్చ



హైదరాబాద్, ఫిబ్రవరి 3: తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్ కొంతమంది మంత్రులతో త్షజాగా సమావేశమ య్యారు. ఈరోజుతో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియతో పాటు బీ-ఫాం అందజేత కార్యక్రమాలు కూడా పూర్త య్యాయి. ఇప్పటికే అభ్యర్థుల తరఫున జోరుగా కొనసాగుతున్న ప్రచారం మరింత విస్తృతం కానుంది. 116 మున్సి పాలిటీలకు, 7 కార్పొరే షన్‌లకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. వారం రోజులపాటు ప్రచారం నిర్వహి ంచుకు నేందుకు అవకాశం ఉండడంతో వ్యూహాలకు అధికార పార్టీ పదును పెడుతోంది.అందులో భాగంగా ఇవాళ పార్లమెంట్ వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో తాజా రాజకీయ పరిణామాలతో పాటు పార్టీ బలాబలాలు, ప్రచార వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంఛార్జి మంత్రులు, సీనియర్ నాయకులు చర్చిస్తున్నారు.పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా పరిస్థితులపై చర్చ ముగిసిన తరువాత ఆయా మున్సిపాలిటీలల్లో పార్టీ పరంగా అనుస రించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల వారీగా డీసీసీ అధ్యక్షుల నుంచి పీసీసీ నివేదికలు తెప్పించుకుంది. ఆ నివేదికల ఆధారంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడించాయి.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనర్హత పిటిషన్‌పై విచారణ



హైదరాబాద్, ఫిబ్రవరి 3: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనర్హత పిటిషన్‌పై రేపు కీలక అడుగు పడనుంది. ఆయనపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. ఉదయం 11 గంటలకు స్పీకర్ తన ఛాంబర్‌లో ఈ విచారణను చేపడతారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కడియం శ్రీహరి, ఆ తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణాల వల్ల కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మారినందుకు గాను ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ విచారణలో భాగంగా, ఫిర్యాదు చేసిన కేపీ వివేకానంద గౌడ్ వాదనలను స్పీకర్ మొదటగా నమోదు చేస్తారు. కడియం శ్రీహరి పార్టీ మార్పు నిబంధనలకు విరుద్ధంగా ఎలా జరిగిందనే అంశంపై వివేకానంద తన దగ్గర ఉన్న ఆధారాలను స్పీకర్ ముందు ఉంచనున్నారు. ఈ విచారణ తర్వాత స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# గుమ్మడిదల మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థులు





**గుమ్మడిదల :**
1 మద్దుల బాల్ రెడ్డి
2 కవ్వం రమ్యరవీందర్ రెడ్డి
3 మద్ది నవీన్ రెడ్డి
4 గోకర్ నిర్మల
5 బండారి యాదగిరి
6 పలనాటి మమత
7 బాను చందర్
8 మద్ది సంధ్యప్రతాప్ రెడ్డి
9 మద్ది మౌనక రెడ్డి
11 పుట్ట నర్సింగ్ రావు
12 ఆకుల ఆంజనేయులు
13 నరేందర్ రెడ్డి
14 తులసిదాస్
15 సులోచన శ్రీనివాస్
16 జైపాల్ రెడ్డి
17 సురభి నాగేందర్ గౌడ్
18 గోవర్ధన్ గౌడ్
19 బ్యాగారి వరలక్ష్మి కృష్ణ
20 లక్ష్మి నారాయణ
21 కొమ్ము మల్లేష్
22 కావలి మంజులశంకర్

# 22 స్థానాల్లో బీఆర్ఎస్ జండా ఎగరవేస్తాం

**- పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు**
**- మున్సిపల్ ఇన్చార్జ్ పట్నం మాణిక్యం**
**- కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపు**









**గుమ్మడిదల** గుమ్మడిదల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ పూర్తిస్థాయిలో ఎన్నికల బరిలో నిలిచిందని మున్సిపల్ ఇంచార్జ్ పట్నం మాణిక్యం స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవని, నాయకత్వం నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు అందరూ ఒకే దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పార్టీ నిర్ణయాలపై స్పష్టత ఉందని, అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటించామని వివరించారు. ఎవరికీ అన్యాయం జరగలేదని, పార్టీ ప్రయోజనాలే ప్రధానంగా నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. పార్టీ నిర్ణయాలే అందరికీ మార్గదర్శకమని, వాటిని గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ప్రతి వార్డులో పార్టీ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారం క్రమబద్ధంగా కొనసాగుతోందని, ప్రజల్లో పార్టీపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. గత పాలనలో మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులే ఎన్నికల్లో పార్టీకి ప్రధాన బలంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధిలో బీఆర్ఎస్ చేసిన పనులను ప్రజలు గుర్తుంచుకుంటున్నారని చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న 22 మంది అభ్యర్థులకు పార్టీ బీఫామ్‌లను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ ఇంచార్జ్ పట్నం మాణిక్యం ముఖ్యఅతిథిగా హాజరై మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో పార్టీ కమిటీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రచారంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యాచరణ సాగుతోందని తెలిపారు. అనవసర వ్యాఖ్యలు, అపోహలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల రోజు వరకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, బూత్ స్థాయి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరును కలవాలని, పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని తెలిపారు.

గుమ్మడిదల మున్సిపాలిటీలో 22 స్థానాల్లో బీఆర్ఎస్ విజయమే తుది లక్ష్యమని, అదే దిశగా పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని పట్నం మాణిక్యం స్పష్టం చేశారు. పార్టీ ఐక్యతే ఈ ఎన్నికల్లో విజయానికి ప్రధాన బలమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆర్డినేటర్ తొంట ఆంజనేయ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, హుస్సేన్, మొగులయ్య, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, పి.శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఫయాజ్, పోచయ్య, సత్యనారాయణ, వీరస్వామి గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గుమ్మడిదల మున్సిపల్ బీఆర్ఎస్ అభ్యర్థులు
1.సంధ్య గోవర్ధన్ రెడ్డి
2.పద్మ వెంకట్రాం రెడ్డి
3.అభిషేక్ రాజా శేఖర్
4.బ్యాగరి దీపిక
5.మేడిపల్లి మురళి
6.తుపాకుల రాధికా
7.సారా కిషన్
8.సంజీవ్ రెడ్డి
9.సోని శేఖర్ రెడ్డి
10.హుస్సేన్
11.చిన్నపాపని కుమార్ గౌడ్
12.ఆకుల సత్యనారాయణ
13.సరెడ్డిగారి వాసుదేవ రెడ్డి
14.డాకూరి మొగులయ్య
15.పొన్నాల ప్రమీల
16.ఆలేటి శ్రీనివాస్ రెడ్డి
17.సురభి కుమార్ గౌడ్
18.మెంగలి మంగయ్య
19.గౌంది లహరి
20.సుంకరి ఎల్లమ్మ
21.శ్రీచుర్ణం చక్రపాని
22.సప్పటి పద్మకుమార్ యాదవ్

# అనంతసాగర్ లో వంద రోజుల పని షురూ ప్రభుత్వ ప్రతి పథకం, ప్రతి పైసా ప్రజల కోసం సర్పంచ్ కుమార్.



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్ పూర్ మండలం లోని అనంత సాగర్ లో వంద రోజుల ప్రణాళిక లో పని నీ సర్పంచ్ క్యాసారం కుమార్ అద్వర్యం లో సెక్రటరీ తో కలిసి ప్రారంభించారు. ప్రతి రోజూ ప్రతి కుటుంబానికి పని కల్పించడం ఎంతో ముఖ్యం. ప్రభుత్వ నిధులను, పనులను మెరుగైన అవగాహనతో ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడం సర్పంచ్ కుమార్ నైపుణ్యం న్నీ గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాగే ప్రతి పథకాన్ని, ప్రభుత్వ ఆదాయాన్నీ ఇలాగే గ్రామానికి వినియోగించుకోవాలని కోరుతున్నారు.

# అవినీతి పాలనకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పడుతారు.

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీయండి**
**బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు**
**మున్సిపల్ ఇంచార్జ్ పాల సాయి**
**అభ్యర్థుల ప్రకటన**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బాల సాయి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.టిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించారు.
బిఆర్ఎస్ పార్టీ కారరైన అభ్యర్థులు వీరే
1మాచబోయి సుగుణ మల్లేష్
2.బండి శ్రీకాంత్ గౌడ్
3.సిద్దునురి ఆశదేవి శంకర్
4.మంద సంతోష
5.దుబ్బాక మౌనిక మహేష్ యాదవ్
6. నకిర్తి జనార్ధన్
7. నాయికోటి రాజేష్
8. గోపమ్మ శ్రీశైలం యాదవ్
9. శెట్టి కవిత శివరాజ్
10. పూజారి ప్రమోద
11. బేలా కృష్ణ
12. హరి నాయక్
13. రావుల ఆంజనేయులు
14. నడిమింటి వీరేష్
15. ప్రభాకర్ రెడ్డి
16. పావని పరమేష్ రెడ్డి
17. బాత్తుల మహేష్ యాదవ్
18. తోట మాధవి నర్సింగ్ రావు
19. అన్నారం నాగయ్య
20. అది గీత రామకృష్ణ

ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినీతి పాలనకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడుతారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. తెలంగాణను సాధించిన కెసిఆర్ పై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు బనాయిస్తూ అపోలో సృష్టిందని మండిపడ్డారు. మహిళలకు 2500 ఇస్తామన్న హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదని కాంగ్రెస్ నాయకులు ఓటు అడగడానికి వస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు సమిష్టి కృషితో జిన్నారం మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని సోమారం, రావల్ కోల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.**ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని సోమారం, రావల్ కోల్ గ్రామాలలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ను నమ్మి ఓటు వేయొద్దని, అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ ఓటు వేయాలని ఓటర్లను మల్లారెడ్డి కోరారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే అభివృద్ధి చేసి చూపిస్తారని దానికి నేనే హామీ అని మల్లారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మల్లన్న జాతర సాగుతుందని, బిఆర్ఎస్ గాలి వేస్తుంది అన్నారు.

# వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**కుత్బుల్లాపూర్ లో వెలసిన 168 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి సేవలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వేణుగోపాలస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ & ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, మనోహర్, లక్ష్మణ్, పులి బలరాం, నర్సింగ్ శౌర్యవీర మరియు స్థానిక డివిజన్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీదే : వంటేరు ప్రతాప్ రెడ్డి

పార్టీ ఎన్నికల ఇంచార్జి మచ్చవేణుగోపాల్ రెడ్డి..

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల జాబితాను బిఆరెస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి,
తూప్రాన్ ఎన్నికల ఇంచార్జ్ మచ్చ వేణు గోపాల్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సర్రాఫ్ సతీష్ చారి 16 మంది పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బిఫాఃశీ లను అందజేశారు,



1 వ వార్డ్: బొంది రజని రాఘవేందర్ గౌడ్
2 వ వార్డ్: దామరంచ అన్వేష్ రెడ్డి
3 వ వార్డ్: బైరం సత్యలింగం
4 వ వార్డ్: రాథోడ్ జైపాల్
5 వ వార్డ్: చెలిమల ప్రియాంక (రఘుపతి)
6 వ వార్డ్: కొక్కొండ సమత కాశిరెడ్డి
7 వ వార్డ్: మన్నె నాగరాజు
8 వ వార్డ్: బొడ్డు రాధాకుమారి
9 వ వార్డ్: బొల్లెబోయిన ఐలయ్య
10 వ వార్డ్: మునిరాతి లక్ష్మి మల్లేష్
11 వ వార్డ్: కానుకంటి సుదర్శన్
12 వ వార్డ్: బొంది అరుణ వెంకటేశ్వర్ గౌడ్
13 వ వార్డ్: చెలిమెల రాములు
14 వ వార్డ్: పోతరాజ్ రచన ధనరాజ్
15 వ వార్డ్: మాసాయిపేట మనెమ్మ అంజయ్య
16 వ వార్డ్: బుక్క స్రవంతి విజయ్,

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తూప్రాన్ పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దే నని పట్టణ ప్రజలు అంత చేసిన అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ని చూసి బలపరిచిన అభ్యర్థులకు కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు, ఈ నెల 11 తేదిన జరగబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికలలో తూప్రాన్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటుందని దిమా వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షులు సతీష్ చారీ, మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి,మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కుషాయిగూడలో డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు-బొంతు శ్రీదేవి.





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కుషాయిగూడ డివిజన్‌లోని సరస్వతి శిశు మందిర్ సమీపంలో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టిన (యూజీడి) పైప్‌లైన్ మరియు డ్రైనేజ్ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా పనులు మంజూరు చేసి ప్రారంభించినందుకు స్థానిక డివిజన్ వాసులు కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.సీతారాం రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,గోపాల్ యాదవ్,చిందం బాల్ నర్సింహ,సుజీత్ రెడ్డి,శ్రీనివాస్ గుప్తా,మైలారం బాల్ నర్సింహ,ప్రకాష్ రెడ్డి,యూత్ నాయకులు చేరన్,సాకెత్ గౌడ్, మైనారిటీ నాయకుడు కరీముల్లా ,హరి నాయకు,వెంకట్ రెడ్డి,భాను నేత,రమేష్,సుధీర్,రాజేష్, మహిళా నాయకురాళ్లు రామా రెడ్డి,మున్ని,గిరిజ,నవనీత,సంధ్య,శిరీష,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినా ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉప్పల్ డివిజన్ లోని గాంధీ నగర్ మార్కెట్ కాలనీ పెద్దలు హనుమంత్ రెడ్డి, జి అబ్రహం, బాలరాజు, నర్సింగరావు, అమరనాథ్, గాంధీ నగర్ యూత్ అసోసియేషన్ యువకులు శేఖర్, శివకుమార్, సాయి రెడ్డి, మనోజ్, చింతా భరత్, నర్సింహా,మల్లేష్, చిన్న,మహేందర్, దేవేందర్,శివ, కిరణ్, క్రాంతి, మల్లి కళ్యాణ్, భాస్కర్, అంబికా, అశ్విని కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ మునుపెన్నడు లేని విధంగా ఉప్పల్ ను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేయడం. అలాగే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, వాటి అమలు చేయడం ప్రజలలో కాంగ్రెస్ పార్టీ వైపు సుముఖంగా ఉన్నారు అని అందుకే కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు అని పార్టీలో చేరిన యువ నాయకులు, కార్యకర్తలు అన్నారు. ప్రతి ఒక్కరికీ పరమేశ్వర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బజార్ జగన్నాథ్ గౌడ్ , ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, కంది శ్రవణ్ రెడ్డి విజయ్ కుమార్, రాజన్న, జావిద్, గొరిగే జహంగీర్, పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ మున్సిపల్ మైసిరెడ్డి పల్లి, డబిల్ పూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం






మేడ్చల్ వాస్తవ తెలంగాణ. ఎల్లంపేట్ మున్సిపల్ మైసిరెడ్డి పల్లి, డబిల్ పూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. వచ్చిన రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రస్తుతం గ్రామాల్లో మంచినీటి కటకట నెలకొందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ఎలా అడుగుతుందని ప్రశ్నించారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మెజార్టీ స్థానాలు గెలిపిస్తే మేడ్చల్ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మల్లారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, నవీన్ రెడ్డి, భాగ్యరెడ్డి, తలారి అశోక్, బారీ సంఖ్యలో కార్యక్రతలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ .దృశ్య సమీక్ష

- మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన






వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి, ఐపీఎస్., గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ .డి.వి. శ్రీనివాస రావు, జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తి శాంతియుతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు.నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
మండల, పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.
మున్సిపల్ ఎన్నికల చట్టాలపై రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ శ్రీ ఏపూరి రాములు గారు పోలీసు అధికారులకు సమగ్ర లీగల్ అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డీజీపీ .అడిగిన ప్రశ్నలకు జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాస రావు, జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భద్రతా చర్యలు, బందోబస్తు ప్రణాళికలు, పోలీసు బలగాల వినియోగంపై వివరించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగా నాయక్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభావాలకు తావు లేదు

- ఎన్నికల సంఘం నియమాలను అనుసరించే గుర్తుల కేటాయింపు
- మున్సిపల్ సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావాలకు తావు లేదని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకు రవి కిరణ్ అన్నారు.మంగళవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవోలు ,మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. వెస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ.. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ఎన్నిక జరగాలని, ఎవరైనా బలవంతంగా ప్రలోభాలు చేసిన, బెదిరించిన, చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఎన్నికల సంఘం నియమాలను అనుసరించే గుర్తుల కేటాయింపు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట దేవాలయం భూముల కబ్జాలను అడ్డుకోవాలి. నందగిరి సతీష్

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు
మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతన్నాయని అఖిలపక్షం ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ పార్టీలతో పాటు జనసేన పార్టీ తరుపున గ్రేటర్ హైదరాబాద్ అడ్ హాక్ కమిటీ సభ్యులు, రాష్ట్ర యువజన నాయకులు నందగిరి సతీష్ పాల్గొని దేవాదాయ స్థలాలు స్థానిక అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నాయకుల కాసుల కకృతి వాళ్ళ ఆక్రమణాలకు గురవుతున్నాయని అలాంటివి ఎలాగైనా అడ్డుకోవాలని, లేదంటే



కులాలని అడ్డు పెట్టుకొని భూ దందా చేసే పరిస్థితి రావచ్చని, అందుకని దేవుడికి సంబందించిన భూములు ఎవరూ ముట్టుకోకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు దారపు దుర్గా ప్రసాద్, తనికంటి రమేష్, జెంజిపోగుల ప్రవీణ్ సాహు, దండే శశిధర్, రామ్ రెడ్డి, లానా తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాంను ఎమ్మెల్సీగా పెద్దల సభకు పంపటం వాళ్లకు ఇష్టం లేదు



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్‌లను నామినేట్ చేసిన విషయం తెలిసిందే. అయితే కళలు, సామాజిక, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం వంటి రంగాల్లో విశేష కృషి చేసిన వారికే గవర్నర్ కోటా వర్తిస్తుందని.. పొలిటికల్ నేపథ్యం ఉన్నవారికి ఎలా నామినేట్ చేస్తారని బీఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీంతో సుప్రీం కోర్టు వారి నియామకాన్ని రద్దు చేసింది. తాజాగా.. ఈ ఎపిసోడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కోదండరాం వంటి వారిని పెద్దల సభకు పంపటం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలకు ఇష్టం లేదని అన్నారు.సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో 'తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు' ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డు-2025ను సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి అవార్డు అందజేశారు. అనంతరం మాట్లాడిన సీఎం... ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబమే అనుభవించిందని మండిపడ్డారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల రూపాయల ఆస్తులు వారికి ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించొద్దంటే ఎలా అని ప్రశ్నించారు. ఉద్యమకారులమని వారికి వారే రాసుకుంటున్నారని.. చేసిన తప్పులకు పోలీసులు నోటీసులు ఇస్తే తప్పేంటని నిలదీశారు.ఉద్యమ సమయంలో సర్వం కోల్పోయిన వారు రాష్ట్రంలో ఎంతో మంది ఉన్నారని అన్నారు. కానీ కేసీఆర్ కుటుంబం మాత్రం వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, రూ.వేల కోట్లు సంపాదించిందని తీవ్ర ఆరోపణలు చేశారు. చేయాల్సిన తప్పులన్నీ చేసిన కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజలు తిరస్కరించినపుడే అర్థం చేసుకోవాలని.. ఆ ఓటమిని తెలంగాణ ప్రజలపైనే నెట్టడం ఎంత వరకు సబబు కాదని హితవు పలికారు. ఉద్యమకారులు అని చెప్పుకొనే వారికి.. కోదండరాం ఉద్యమకారుడిగా కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. అన్ని పార్టీలను ఏకం చేసి రాజకీయ ఐకాస ఏర్పాటు చేసిన కోదండరాంను అనాడు తీవ్రంగా అవమానించారని గుర్తు చేసారు. ఇంటి తలుపులు బద్దలు కొట్టి మరీ అరెస్టు చేశారని అన్నారు. కోదండరాంను ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తే.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆక్షేపించారు.

# జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్, బీజేపీ

**- అభ్యర్థులకు సమాచారం అందించిన బీఆర్ఎస్**




కరీంనగర్: మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బీఫారం అందించేందుకు మంగళవారం వరకు గడువు ఉంది. దీంతో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేశాయి. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ, కాంగ్రెస్ తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి. బీఆర్ఎస్ తమ అభ్యర్థులకు సమాచారం అందించిందని తెలిసింది.ఇక ప్రచారంపై దృష్టి
కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ రెండు విడతలుగా సమావేశమై అభ్యర్థుల విషయమై చర్చించి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి జాబితాను అప్పగించింది. సోమవారం రాత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అభ్యర్థుల జాబితాకు ఆమోదం తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ఇక ప్రచారంపై అన్ని పార్టీలు దృష్టి పెట్టనున్నాయి.బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక విషయంలో స్థానిక శాసనసభ్యుడు గంగుల కమలాకర్ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జిగా మాజీ ఎంపీ బి. వినోద్‌కుమార్ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్నారు. పార్టీలో ఒక్కో స్థానంలో ఇద్దరు, ముగ్గురు చొప్పున నామినేషన్లు వేయగా అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించకుండా నామినేషన్లను వేసిన వారిని పిలిపించి అభ్యర్థి ఎవరో చెబుతూ మిగతా వారిని ఉపసంహరణ కోసం బుజ్జగిస్తున్నారు. ఎంపిక చేసిన వారికి బీఫారం ఇచ్చినట్లు తెలిసింది.ఎంఐఎం పార్టీ కార్పొరేషన్ పరిధిలో బలమైన శక్తిగా ఉంది. ఆ పార్టీ ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ఎంపిక చేసి బీఫారాలు అందజేసింది. మిగతావారి వివరాలను మంగళవారం వెల్లడించే అవకాశముంది.బీజేపీ తన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. జిల్లా నుంచి త్రిసభ్య కమిటీ పార్టీ నిర్వహించిన సర్వేల ఆధారంగా 66 మంది అభ్యర్థుల జాబితాను రూపొందించింది. ఈ జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఖరారు చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారానికి సోమవారం శ్రీకారం చుట్టారు.

# సుస్థిరమైన పాలనకు బీజేపీ గెలుపు అవసరం

**తూప్రాన్ మున్సిపల్ పీఠం కైవసం చుకుంటాం : బైరి శంకర్**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** సుస్థిరమైన పాలన కోసం బీజేపీ గెలుపు అవసరం అని సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల పార్టీ అభ్యర్థులను ప్రకటించి బిఫామ్ లు అందచేశారు. మోడీ నాయకత్వం లో దేశం ప్రపంచ శక్తి గా ఎదుగుతుంది అని అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో నత్తి మల్లేష్, జానకిరామ్ గౌడ్,పిట్ల పోచయ్య, జక్కిడి నరేందర్ రెడ్డి( బుల్లెట్ రాజు ) తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్ మున్సిపల్ బీజేపీ అభ్యర్థులు జాబితా

1 వ వార్డు గాల్మే ధనలక్ష్మి
2 వ వార్డు చందా అశోక్
3 వ వార్డు పోతారాజు నాగరాజు
4 వ వార్డు కుతాడి రాజు
5 వ వార్డు రాకేష్
6 వ వార్డు శంభుల రవళి
7 వ వార్డు మన్నె స్వామి
8 వ వార్డు బాసంపల్లి అరుణ
9వ వార్డు మన్నె ఆంజనేయులు
10వ వార్డు సంఖ్య అలేఖ్య



11వ వార్డు బొల్లం సత్యనారాయణ
12వ వార్డు చిర్ల పద్మ
13వ వార్డు దేవత సాయి కిరణ్
14వ వార్డు దమ్మన్నగారి పద్మ
15వ వార్డు భూమన్నగారి అఖిల
16వ వార్డు కంఠయపాలెం నవ్య శ్రీ.



# ప్రాణాలతో చెలగాటం వద్దు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్



హైదరాబాద్ : సోషల్ మీడియాలో పాప్యులారిటీ కోసం పాకులాడుతున్న నేటి యువత ప్రాణాలతో చెలగాట మాడుతున్నా మనే విషయాన్ని కూడా గుర్తించలేకపో తోంది. ఇందుకు ఎన్నో ఉదాహరణలు నెట్టింట కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. అయితే మూర్ఖత్వానికి పరాకాష్టగా నిలిచిన ఓ యువకుడి వీడియోను హైదరాబాద్ సీపీ సజ్జనార్ తాజాగా నెట్టింట పంచుకున్నారు. ఇలాంటి పనులు చేసి ప్రాణాల మీదకు తె చ్చు కో వ ద్దని హెచ్చరించారు.వీడియోలో కనిపించిన దాని ప్రకారం, రైలు వచ్చే ముందు ఓ యువకుడు పట్టాలపై నిలబడ్డాడు. సరిగ్గా రైలు వస్తోందనంగా అతడు పట్టాల మధ్యలో బోర్లా పడుకున్నాడు. రైలు తనకు తగలకుండా కింద పడుకుని అత్యంత ప్రమాదకరంగా స్టంట్ చేశాడు. అదృష్టవశాత్తూ పట్టాల మధ్య ఉన్న అతడికి తగలకుండానే రైలు పైనుంచి వెళ్లిపోయింది. ఆ తరువాత మెల్లగా లేచిన అతడు ఏదో ఘనకార్యం చేసినట్టు చేతులను పైకి లేపి గట్టిగా అరిచాడు. ఇక అక్కడే ఉన్న అతడి స్నేహితులు కూడా అరపులు, కేకలతో యువకుడిని ప్రోత్సహించారు.ఈ వీడియోను షేర్ చేసిన సీపీ సజ్జనార్ వైరల్ మోజులో పడి కొట్టుకుపోతున్న యువతను ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. వైరల్ పిచ్చితో ఇలాంటి పనులు చేయడం సాహసం అనిపించుకోదని హితవు పలికారు. ఇది మూర్ఖత్వానికి పరాకాష్ట అని తేల్చి చెప్పారు. ఒక్క సెకెను తేడా జరిగినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఇక వీడియోపై జనాలు కూడా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. కట్టుతప్పుతున్న యువతకు చట్టప్రకారం గట్టిగా బుద్ధి చెబితే ఇలాంటి ఉదంతాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.

# హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ ఆ ప్రాంతంలో కొత్త స్కైవాక్ ట్రాఫిక్ సమస్యలకు చెక్




హైదరాబాద్:ఐటీ హబ్‌గా దూసుకెళ్తున్న హైదరాబాద్‌లో రోజు రోజుకూ జనాభా భారీగా పెరిగిపోతోంది. ఐటీ కారిడార్‌లో నిత్యం లక్షల మంది టెకీలు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం ఆ మార్గాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఈ ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు విస్తరణ పనులను ఎప్పటికప్పుడు చేపడుతూనే ఉంది. అయినప్పటికీ జనం, వాహనాల రద్దీతో.. నగరంలో జనం ట్రాఫిక్ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అదే సమయంలో ట్రాఫిక్ సమయంలో పాదచారులు నడిచేందుకు, రోడ్డు దాటేందుకు కూడా చాలా కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రద్దీగా ఉండే కీలక ప్రాంతాల్లో స్కైవాక్‌లను ఏర్పాటు చేస్తోంది. విశాలమైన రోడ్లు దాటలేక ఇబ్బంది పడేవారికి.. ట్రాఫిక్ ఉన్న సమయంలో.. పాదచారులు ఈ స్కైవాక్‌లను ఉపయోగించి.. సులువుగా గమ్యాన్ని చేరుకోవచ్చు.ఇప్పటికే నగరంలోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్కైవాక్‌లపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సైబరాబాద్‌లోని రాయదుర్గ్-టీ హబ్ వద్ద కొత్త స్కైవాక్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. స్కైవాక్ రెడీ.. ఆ రూట్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్.. దూసుకెళ్లిపోవచ్చు హైదరాబాద్‌లోని రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు, పాదచారుల భద్రత, మరింత సౌకర్యంగా నడిచి వెళ్లడం కోసం ఈ స్కైవాక్‌ను నిర్మించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి పోలీస్, ట్రాఫిక్ ఉన్నతాధికారులతో సోమవారం (ఫిబ్రవరి 2) రోజున సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం రమేష్.. క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించారు.హైదరాబాద్‌లో కొత్త స్కైవాక్.. అధునాతన లిఫ్టులు, ఎస్కలేటర్లతో.. ఈ ప్రాంతంలోనే..!ఈ స్కైవాక్.. రాయదుర్గ్ నుంచి ప్రారంభమై మెట్రో స్టేషన్, ఐకియా ఫ్లైఓవర్, ఐఓసీఎల్ జంక్షన్ మీదుగా టీ-హబ్ వరకు నిర్మించనున్నారు. మెట్రో ప్రయాణికులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, నగరవాసులతో కిక్కిరిసిపోయి ఉండే ట్రాఫిక్, పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని.. ఈ స్కైవాక్ ప్రాజెక్టును అధికారులు ప్రతిపాదించారు.ఈ స్కైవాక్ నిర్మాణంతో దాదాపు 30 శాతం ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని అధికారులు ప్రణాళికలు వేశారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహాయంతో ఈ స్కైవాక్ ప్రతిపాదనను అధికారులు రూపొందించారు. ఈ స్కైవాక్ ఫేజ్-1లో భాగంగా 500 మీటర్ల మేర నిర్మించనున్నారు. ఇక టీ-హబ్, మైండ్ స్పేస్ సీ-గేట్‌ను కలుపుతూ 400 మీటర్ల అండర్‌పాస్ నిర్మించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఖర్చులపై నిశిత నిఘా



హనుమకొండ, ఫిబ్రవరి 2 : మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ. నేడు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. పోలింగ్ తేదీ ఈనెల 11న(మంగళవారం) నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే. అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితి, ఎన్నికల అధికారుల లెక్కింపు ఎలా ఉంటుందో చూద్దాం.ఖర్చు పరిమితిపార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ.4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు.వీటిని ఖర్చు కింద లెక్కిస్తారు.ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సో షల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక చూపించాలి.పరిమితి మించితే.ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది. పార్టీ చేసింది అన్న కారణం చెప్పి తప్పించుకోలేరు.

# ఉద్యోగాలపై త్వరలో సీఎం భారీ ప్రకటన: కాంగ్రెస్ ఎమ్మెల్సీ ప్రకటన



హైదరాబాద్, ఫిబ్రవరి 03: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి.. కాంగ్రెస్ పార్టీని గెలిపించింది నిరుద్యోగులేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొలువుల పండగ ఎలా జరిగిందో తెలంగాణ యువతకి తెలుసునన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు ఎందుకు ఇచ్చామంటే యువతకి భరోసా కల్పించేందుకేనని వివరించారు. నోటిఫికేషన్స్ ఇస్తే కొలువు వస్తుందనే భరోసా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుద్యోగులకు కల్పించామని చెప్పారు. మంగళవారం నాడు నాంపల్లిలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేటీఆర్ 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలను అంగట్లో సరకులు అమ్మినట్టు అమ్మారని విమర్శించారు.10 ఏళ్లలో నిరుద్యోగులను బాధపెట్టిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు సానుభూతి చూపిస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులపై మండిపడ్డారు బల్మూరి వెంకట్. వాళ్లకి చిత్తశుద్ధి ఉంటే 10 ఏళ్లలో అమ్ముకున్న ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రం.. కేసీఆర్, కేటీఆర్ గడీ కాదన్నారు. తాజాగా టీజీపీఎస్సీ వన్ టైమ్ పాస్ వర్డ్ రిజిస్ట్రార్లు ప్రాసెస్ చేస్తుందని వివరించారు. పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ చేస్తామంటూ.. ఇప్పుడు ఎవరిని రెచ్చగొట్టటానికి ప్రయత్నం చేస్తున్నారంటూ కేటీఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్సీ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే భారీ ప్రకటన చేస్తారని చెప్పారు. తప్పుడు ప్రచారాలను నమ్మకండంటూ యువతకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు

# సదాశివపేట హనుమాన్ నగర్ 8 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త గొల్ల భారతి సోమశేఖర్ ప్రచారం జోరు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మున్సిపల్ ఎలక్షన్స్ చి కావడంతో కౌన్సిలర్ అభ్యర్థులు భారీగా దాఖలు చేసినారు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త గొల్ల భారతి సోమశేఖర్ మున్సిపల్ వార్డ్ నెంబర్ పోటీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 వ వార్డు కుటుంబ సభ్యులందరికీ నమస్కారం తెలియజేస్తూ అమ్మలు అక్కలు మహిళలు చెల్లెలు అన్నలు తమ్ముళ్లు అందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అభ్యర్థి స్వగృహం నుండి ర్యాలీగా బయలుదేరి తెలంగాణ అమరవీరుల స్తూపం పూలమాలవేసి మరియు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు సదాశివపేట పట్టణంలో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేసినారు మీ అందరి ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరుతున్నాను అన్నారు వార్డు ప్రజలందరికి రుణపడి ఉంటానని కార్యకర్తలు పట్టణ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# సర్వజన హితం వేప చెట్లా ప్రత్యేకత ఆ వేప చెట్లా ను వైరస్ నుండి కాపాడండి.

**- సాయినాథ్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు.**



కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కీసర మండలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాగారంలోని వేప చెట్లకు గతంలో లాగా వైరస్ వ్యాపించి పచ్చదనంతో మంచి నీడనిచ్చేటీవీ ఈ వేప చెట్లు. కనుమరుగు అయ్యే పరిస్థితి నెలకొంది.ప్రపంచం లో ప్రజలకు ఒక ఆరోగ్య దాయిని, ఆయుర్వేదం లో వేప చెట్లకు ప్రత్యేక స్థానం.ఈ మధ్యకాలంలో మళ్లీ అలాంటి వైరస్ వ్యాధితో వేప చెట్లు ఎండిపోతున్నాయి. కాబట్టి దయచేసి జిహెచ్ఎంసి అధికారులు మరియు సిబ్బంది ఈ విషయంలో చొరవ తీసుకొని నాగారంలోని వేప చెట్లకు మళ్లీ పునర్జీవనం పోసి పరిరక్షించాల్సిందిగా బిఆర్ఎస్ సీనియర్ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్ చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ ఒక ప్రకటన లో కోరారు.

# ఏపీ మంత్రివర్గ సమావేశం చర్చిస్తున్న అంశాలివే



**అమరావతి, ఫిబ్రవరి 3:** ఏపీ మంత్రివర్గ సమావేశం మంగళవారం ప్రారంభమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో అజెండాలోని అంశాలకంటే నాన్ అజెండా అంశాలపైనే ఎక్కువగా చర్చ జరుగుతోంది. తిరుమల లడ్డూ ప్రసాదంపై సిట్ ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి రాసిన లేఖ అంశంపై కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. గత మంత్రి మండలి సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చ రాగా.. నివేదిక వచ్చాక దీనిపై మాట్లాడుదామని సీఎం చెప్పడంతో అప్పట్లో వాయిదా పడింది.ఇదిలా ఉండగా, సిట్ నివేదిక ఆధారంగా కూటమి పార్టీలు వేసిన ఫ్లెక్సీలు, వైసీపీ నేతల నోటి దురుసు వ్యాఖ్యలతో తలెత్తిన పరిస్థితులపైనా కేబినెట్‌లో చర్చిస్తున్నట్లు సమాచారం. ఇక, కేబినెట్ సమావేశంలో కేవలం నాలుగు అంజెడా అంశాలు మాత్రమే ఉన్నాయి. జలవనరుల శాఖలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు సవరించిన పరిపాలన అనుమతులకు మంత్రిమండలి ఆమోదం తెలుపనుంది. విద్యుత్ శాఖకు సంబంధించిన పలు నిర్ణయాలకు మంత్రిమండలిలో ఆమోద ముద్ర పడనుంది.

# నెయ్యి కల్తీ వ్యవహారం ఏపీ కేబినెట్‌లో సిట్ నివేదికపై చర్చ

**అమరావతి, ఫిబ్రవరి 3:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై సిట్ ఇచ్చిన నివేదిక, లేఖ, ఛార్జ్‌షీట్‌పై ఏపీ మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. (మంగళవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లడ్డూ ప్రసాదంలో రసాయనాలు కలిపిన విధానం, వివిధ విభాగాల తప్పిదాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి 11 పేజీలతో సిట్ నివేదికను అందజేసింది.నివేదికలో సిట్ పేర్కొన్న అంశాలపై కేబినెట్‌లో చర్చిస్తున్నారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడకంలో విస్తుపోయే అంశాలు బయటపడుతున్నాయని మంత్రులు చెబుతున్నారు. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌ను కేబినెట్‌కు పిలిపించారు. సిట్ నివేదిక ఆధారంగా న్యాయపరమైన చర్యలపై



అడ్వకేట్ జనరల్‌తో చర్చించారు. నివేదికలోని ప్రతి అంశంపై లోతుగా మంత్రివర్గంలో చర్చ జరుగుతోంది. ప్రభుత్వం తరఫున ఈ కేసులో ఏవైనా ఇంప్లీడ్ అవకాశాలు ఉన్నాయా? అనే అంశంపైనా ఆరా తీస్తోంది కేబినెట్. సూత్రధారులను వదిలేశామని వస్తున్న ఆంధ్రజ్యోతి కథనంపై కేబినెట్ దృష్టి సారించింది. డీజీపీని కూడా సమావేశానికి పిలిపించి చర్చిస్తున్నారు మంత్రులు. సిట్ రాసిన లేఖ, ఛార్జ్‌షీట్, నెయ్యిలో రసాయనాల మిశ్రమం వంటి వివరాలపై మంత్రివర్గం చర్చిస్తోంది.

# నాటుకోడి ధరలపై ఎంపీ అవినాశ్‌రెడ్డి ఆవేదన

**ఢిల్లీ, ఫిబ్రవరి 3 :** పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ వేదికగా నాటుకోడి మాంసం ధరల పెరుగుదలపై అవినాశ్‌రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నాటుకోడి మాంసం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ప్రస్తావించారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మటన్ కంటే నాటుకోడి ఖరీదా? .అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. మటన్ ధరలకంటే నాటుకోడి మాంసం ధరలు ఎక్కువగా ఉంటే, కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని పార్లమెంటులో ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన నాటుకోడి మాంసం, ప్రస్తుతం సామాన్యులకు అందని స్థాయికి చేరిందని అవినాశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఒక్క మాటలో తేల్చేసిన కేంద్రం.ఈ ప్రశ్నకు కేంద్రప్రభుత్వం తరఫున కేంద్రమంత్రి లలన్ సింగ్ లిఖితపూర్వక



సమాధానం ఇచ్చారు. నాటుకోడి మాంసం ధరలు మటన్ కంటే ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలను లలన్ సింగ్ పూర్తిగా ఖండించారు.కేంద్రం తెలిపిన వివరాలిలా.మటన్ ధర రూ. 900 వరకు, నాటుకోడి మాంసం ధర సగటున రూ. 500 మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఈ ధరల ప్రకారం.. నాటుకోడి మాంసం మటన్ కంటే తక్కువ ధరకే లభిస్తున్నట్లు లలన్ సింగ్ తెలిపారు.రాజకీయ వర్గాల్లో చర్చ..ఈ అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో ధరల వాస్తవ పరిస్థితి వేరు, కేంద్రం చెప్పిన గణాంకాలు వేరనే విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాటుకోడి మాంసం ధరలపై పార్లమెంట్‌లో కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి లేవనెత్తిన ప్రశ్న, కేంద్ర, రాష్ట్రాల మధ్య ధరల వాస్తవ పరిస్థితులపై మరోసారి చర్చకు తెరలేపింది. కేంద్రం మాత్రం అధికారిక గణాంకాలతో ఒక్క మాటలో సమాధానం ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# సీఎం చంద్రబాబుపై దుర్భాషలు మాజీ మంత్రి కాకాణికి నోటీసులు

**నెల్లూరు, ఫిబ్రవరి 3:** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి పోలీసులు వెళ్లారు. ఆయనకు అధికారులు నోటీసులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో పరుష పదజాలంతో దుర్భాషలాడిన ఆరోపణలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల



నేపథ్యంలో నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలు పోలీస్ స్టేషన్లలో కాకాణిపై కేసులు నమోదయ్యాయి.సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సోమిరెడ్డి తల్లిదండ్రులపైనా కాకాణి దుర్భాషలాడారు. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం కాకాణి నివాసానికి వెళ్లి, ఆయనతో మాట్లాడిన అనంతరం నోటీసులు అందజేశారు. ఈ కేసుల్లో విచారణకు సహకరించాలని, అవసరమైన వివరాలు అందించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో నెల్లూరు జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది.నోటీసులపై కాకాణి..పోలీసులు నోటీసులు ఇచ్చారని.. ఈరోజు సాయంత్రమే విచారణకు రావాలని చెప్పారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు గాను విచారణకు పిలిచినట్లు తెలిపారు. ఏ అంశంలో తాను ఆరోపణలు చేశానో స్పష్టంగా చెప్పాలని పోలీసులను అడిగానని చెప్పారు. ఏ అంశంలో విచారణకి రమ్మన్నారో చెబితే, వాటికి సంబంధించిన ఆధారాలు తీసుకువెళతానన్నారు. అయితే, ఎఫ్ఐఆర్‌లో ఏ అంశం ఉందనేది స్పష్టత లేదన్నారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇస్తే, విచారణకు హాజరవుతానని కాకాణి గోవర్ధన్ స్పష్టం చేశారు.

# అలాంటి వారికి పోలీసు ట్రీట్మెంట్ ఖాయం

**అమరావతి, ఫిబ్రవరి 3:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ఎలాంటి పొంతన లేదని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత రెండు రోజుల్లో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తల కోపాన్ని అదుపు తప్పకుండా సంయమనం పాటించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.నాయకులకు వాస్తవాలను వివరించి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను గుర్తు చేసి.. వైసీపీ ఉచ్చులో పడకుండా నియంత్రించామన్నారు హోంమంత్రి. టీడీపీ కార్యకర్తలను గత 20 నెలలుగా పూర్తి అదుపులో పెట్టాం కాబట్టే రాష్ట్రంలో మంచి వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యకర్తల కడుపు మంటను అర్థం చేసుకున్నప్పటికీ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సరైన సమయంలో హితబోధ చేసిన నాయకుడు చంద్రబాబు అని అనిత కొనియాడారు. గతంలో 'బోసు డీకే' అనే



పదానికి బూతు సృష్టించి టీడీపీ కార్యాలయంపై జగన్ దాడి చేయించారని గుర్తుచేశారు. ఆ పదానికే తన కార్యకర్తలకు బీపీలు వచ్చాయని జగన్ సమర్థించుకున్నారని మంత్రి తెలిపారు.వైసీపీ నేతలు అసభ్య పదజాలంతో దూషిస్తుంటే కూడా తమ అధినేత ఇప్పటికీ సంయమనం పాటించమని సూచిస్తున్నారని హోంమంత్రి అన్నారు. హింసను, విధ్వంసాన్ని ప్రోత్సహించి ప్రజలను జగన్ భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. బూతులు, హింసాత్మక చర్యలతో వైసీపీ నేతలను ప్రోత్సహించారే తప్ప ఏనాడైనా తప్పుని చెప్పారా అంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఒక క్రిమినల్ ఆలోచనా విధానాలను, విజనరీ ఆలోచనలను అర్థం చేసుకున్నారని అన్నారు. క్రిమినల్ ఆలోచనలతో రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేయాలనే ఆలోచన రావాలంటేనే భయపడేలా రాజకీయ రౌడీలకు పోలీసు ట్రీట్మెంట్ ఇస్తామని మంత్రి అనిత వార్నింగ్ ఇచ్చారు.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు

**అమరావతి, ఫిబ్రవరి 3 :** ఏపీలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారంటూ వస్తున్న ఫిర్యాదులపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ పెట్టారాయన. కాకినాడ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు.అధిక ధరలకు మద్యం



విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అది ప్రభుత్వానికి చెడ్డ పేరు కూడా తెస్తోందని పేర్కొన్నారు. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. అధిక ధరలకు విక్రయించే మద్యం వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

# వైసీపీ నేతలకు వరుస షాకులు కేసులు నోటీసులతో ఉక్కిరిబిక్కిరి తాజాగా మరో ఇద్దరు

**అమరావతి, ఫిబ్రవరి 3:**ఏపీ రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు అధికార, విపక్ష పార్టీల మధ్య నిప్పు రాజేసింది. దీంతో మాటల తూటాలు, ఇళ్లపై దాడులు, కేసులు.. ఇలా ఏపీ రాజకీయం మొత్తం వేడెక్కిపోయింది. ఈ క్రమంలోనే విపక్ష వైసీపీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా మరికొందరు మాజీ మంత్రులు కూడా కేసులు, నోటీసులతో ఉక్కిరిబిక్కిరయ్యే పరిస్థితి.తాజాగా మాజీ మంత్రి విడదల రజినీపై కేసు నమోదైంది. జనవరి 30వ తేదీన విడదల రజిని అనుచరులు, టీడీపీ నాయకుల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు విడదల రజినీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా యడ్లపాడు పోలీసులు విడదల రజినితో పాటుగా 21 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసు నమోదు చేశారు.విడదల రజినిపై కేసు, కాకాణికి నోటీసులుమరోవైపు వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లిన పోలీసులు.. ఆయనకు నోటీసులు అందించారు. ముఖ్యమంత్రి




చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతలు చేసిన ఫిర్యాదు ఆధారంగా.. కాకాణిపై కేసులు నమోదయ్యాయి. నెల్లూరు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే విచారణకు రావాలంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు.వాస్తవాలు మాట్లాడితే దాడులు చేస్తారా: జోగి రమేష్‌బొల్లా బ్రహ్మనా యుడిపై కేసు.అటు వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత బొల్లా బ్రహ్మనా యుడుపైనా కేసు నమోదైంది. వినుకొం డ పోలీసులు బొల్లా బ్రహ్మనాయుడు మీద కేసు నమోదు చేశారు. జనవరి 31వ తేదీ వినుకొండలోని వెంకటేశ్వ రస్వామి ఆలయంలో బొల్లా బ్రహ్మనా యుడు, ఇతర వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ గా తోపులాట జరగ్గా.. ఓ కానిస్టేబుల్‌ను వైసీపీ నేతలు తోసేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడినట్లు చెప్తున్నారు. ఈ కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగానే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటుగా 27 మంది వైసీపీ నేతలపై వినుకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రధానికి సీఎం చంద్రబాబు అభినందనలు



**అమరావతి, ఫిబ్రవరి 3:** భారత్ – అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (్రావీ వీశీఱ) నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు.చంద్రబాబు ట్వీట్..అమెరికాతో చారిత్రక వాణిజ్య ఒప్పందం చేసుకోవటంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి అభినందించారు. సుంకాలను 18% శాతానికి తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందన్నారు. ఈ చారిత్రాత్మక ఒప్పందం ఏపీ సహా దేశ యువత, రైతులకు అపారమైన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# జనసేన విచారణ కమిటీ ముందుకు అరవ శ్రీధర్, మధ్యలోనే బయటకు

**అమరావతి, ఫిబ్రవరి 3:**రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విచారణ కమిటీ ముందు హాజరయ్యారు. అరవ శ్రీధర్ మీద ఓ మహిళ లైంగిక ఆరోపణలు చేసిన నేపథ్యంలో జనసేన పార్టీ ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంపై విచారణ కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా అరవ శ్రీధర్ ను జనసేన అధిష్టానం ఆదేశించింది. వారం రోజులు గడువు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన విచారణ కమిటీ ముందు హాజరయ్యారు. అయితే సమావేశం మధ్యలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బయటకు వచ్చేసినట్లు తెలిసింది. బయట విలేకర్లతో మాట్లాడుతూ.. తన వివరణ మొత్తం అధిష్టానానికి చెప్పినట్లు అరవ శ్రీధర్ తెలిపారు. అన్ని వివరాలు సమర్పించానని.. పార్టీ నిర్ణయం తీసుకుంటుందంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు జనసేన పార్టీ జనరల్ బాడీ మీటింగ్‌లోనూ అరవ శ్రీధర్ వ్యవహారం చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ విషయం మీద డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీరియస్ అయినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రైల్వే కోడూరు ఎమ్మెల్యే



అరవ శ్రీధర్ విచారణ కమిటీ ముందు హాజరై తన వివరణ తెలియజేశారు. ఈ వివరణ ఆధారంగా అరవ శ్రీధర్ విషయంలో జనసేన పార్టీ చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.మరో వీడియో విడుదల చేసిన బాధితురాలుమరోవైపు అరవ శ్రీధర్ మీద ఆరోపణలు చేసిన బాధితురాలు మరో వీడియో విడుదల చేశారు. ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దంటూ ఈ వీడియోలో బాధితురాలు కోరారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టకు భంగం కలిగించవద్దంటూ కోరారు. పవన్ కళ్యాణ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని.. ఈ విషయంలో ఆయనకు ప్రమేయం లేదన్నారు. ఇదే సమయంలో అరవ శ్రీధర్ మీద మరికొన్ని ఆరోపణలు చేశారు. అధికారం, డబ్బుతో తనను లోబరుచుకోవాలని చూస్తున్నారని.. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. అరవ శ్రీధర్, తన ఫోన్లలోని డేటాను పరిశీలిస్తే నిజానిజాలు తెలుస్తాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అరవ శ్రీధర్ మద్దతుదారులు మాత్రం దీని వెనుక కుట్ర కోణం ఉందని ఆరోపిస్తున్నారు. ఆ మహిళ ఏదో ఆశించి అరవ శ్రీధర్ మీద ఆరోపణలు చేస్తున్నారని మండిపడుతున్నారు. అరవ శ్రీధర్‌ను రాజకీయంగా దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.

# మొత్తం టోర్నీ కాదు కేవలం భారత్ మ్యాచ్‌కే బహిష్కరణ ఎందుకు



బంగ్లాదేశ్ ఆడే మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చడానికి ఐసీసీ నిరాకరించడాన్ని పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ వంటి టోర్నీలకు 'హైబ్రిడ్ మోడల్'ను అనుసరించిన ఐసీసీ, ఇప్పుడు పక్షపాత నిర్ణయాలు తీసుకుంటోందని పాక్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే "న్యాయం, సమానత్వం" కోసం భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ఒక నిరసన చర్యగా ప్రకటించింది.ఆదాయం కోసం ఒక దారి.. నిరసన కోసం మరో దారి: పాకిస్థాన్ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజంగా ఐసీసీ పక్షపాతంగా వ్యవహరిస్తుంటే, పాక్ మొత్తం టోర్నీ నుంచే తప్పుకోవాలి. కానీ, కేవలం భారత్ మ్యాచ్‌ను మాత్రమే బహిష్కరించి మిగతా మ్యాచ్‌లు ఆడటం ద్వారా ఐసీసీ నుంచి వచ్చే భారీ ఆదాయాన్ని పీసీబీ వదులుకోవడం లేదు. ఐసీసీని విమర్శిస్తూనే, దాని వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను పొందడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజకీయ లబ్ధి కోసమేనా..?భారత్-పాక్ మ్యాచ్‌కు ఉండే ప్రపంచవ్యాప్త క్రేజ్, ఆదాయం దృష్ట్యా పాక్ గతంలో ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా బంగ్లాదేశ్‌కు మద్దతు పేరుతో కేవలం ఈ ఒక్క మ్యాచ్‌ను అడ్డుకోవడం వెనుక రాజకీయ లబ్ధి పొందే ఎత్తుగడ కనిపిస్తోంది. టోర్నీ నుంచి పూర్తిగా తప్పుకుంటే ఐసీసీ కఠిన ఆంక్షలు విధిస్తుందని, అందుకే ఇలా కేవలం ఒక మ్యాచ్‌ను బహిష్కరించి తప్పించుకోవాలని పాక్ భావిస్తోంది.ఐసీసీ ఆందోళన..పాక్ నిర్ణయంపై ఐసీసీ తాజాగా స్పందించింది. జట్లు తమకు నచ్చిన ప్రత్యర్థులను ఎంచుకుని బహిష్కరిస్తే వరల్డ్ కప్ విశ్వసనీయత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేసింది. రాజకీయ కారణాలతో ఇలాంటి ఎంపిక చేసిన బహిష్కరణలు అంతర్జాతీయ క్రీడలకు ప్రమాదకరమని హెచ్చరించింది. ఈ వ్యవహారాన్ని బీసీసీఐపై కాకుండా ఐసీసీపై నిరసనగా చిత్రించడం ద్వారా పాక్ నైతిక ఆధిక్యత సాధించే ప్రయత్నం చేస్తోంది.పాకిస్థాన్ తీసుకున్న ఈ నిర్ణయం ఒక పోరాటంలా కాకుండా 'నాటకీయ ప్రదర్శన'లా మారిందని క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఐసీసీ కోరినట్లుగా పాక్ చేస్తుందా లేక తన మొండి వైఖరితో టోర్నీని సంక్షోభంలోకి నెడుతుందో చూడాలి.

# బంగారం ధరలు మరోసారి ధమాల్



బంగారం ధరలు మళ్లీ డౌన్ అయ్యాయి. గంటల వ్యవధిలోనే ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బులియన్ మార్కెట్లో సెకన్ సెకన్‌కు ట్రేడింగ్‌లో గోల్డ్ రేట్లలో హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. మంగళవారం మరోసారి గోల్డ్ రేట్లు భారీగా తగ్గాయి. ఈ తగ్గింపు అనంతరం వివిధ నగరాల్లో రేట్లు ఇలా..బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి గుడ్‌న్యూస్. బంగారం ధరలు మరోసారి భారీగా పతనమయ్యాయి. వరుసగా కుప్పకూలుతూ వస్తోన్న గోల్డ్ రేట్లు.. మంగళవారం మరోసారి పడిపోయాయి. ఇక బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గుతూ వస్తోన్నాయి. గోల్డ్, సిల్వర్ రేట్లు వేలల్లో తగ్గుతూ వస్తోండగా.. మంగళవారం గంటల వ్యవధిలోనే మరోసారి గోల్డ్ ధరలు భారీగా తగ్గాయి.బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి గుడ్‌న్యూస్. బంగారం ధరలు మరోసారి భారీగా పతనమయ్యాయి. వరుసగా కుప్పకూలుతూ వస్తోన్న గోల్డ్ రేట్లు.. మంగళవారం మరోసారి పడిపోయాయి. ఇక బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గుతూ వస్తోన్నాయి. గోల్డ్, సిల్వర్ రేట్లు వేలల్లో తగ్గుతూ వస్తోండగా.. మంగళవారం గంటల వ్యవధిలోనే మరోసారి గోల్డ్ ధరలు భారీగా తగ్గాయి.బంగారం ధరలు మంగళవారం రూ.1500 మేర తగ్గగా.. సిల్వర్ ధర రూ.20 వేలు తగ్గింది. ఈ తగ్గింపు తర్వాత ప్రస్తుతం హైదరాబాద్‌లో తులం బంగారం ధర రూ.1,51,750గా ఉంది. సోమవారం ఈ ధర రూ.1,53,170 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే నేడు రూ.1420 తగ్గుముఖం పట్టింది. ఇక నగరంలో 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,39,100 వద్ద ఇప్పుడు కొనసాగుతోంది.బంగారం ధరలు మంగళవారం రూ.1500 మేర తగ్గగా.. సిల్వర్ ధర రూ.20 వేలు తగ్గింది. ఈ తగ్గింపు తర్వాత ప్రస్తుతం హైదరాబాద్‌లో తులం బంగారం ధర రూ.1,51,750గా ఉంది. సోమవారం ఈ ధర రూ.1,53,170 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే నేడు రూ.1420 తగ్గుముఖం పట్టింది. ఇక నగరంలో 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,39,100 వద్ద ఇప్పుడు కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారంపై నిన్నటితో పోలిస్తే నేడు రూ.1300 తగ్గింది. ఇక విజయవాడ, విశాఖపట్నంలో ఇవే ధరలు ఉన్నాయి. అయితే రాష్ట్రాలు విధించే ట్యాక్స్‌లను బట్టి వేర్వేరు రాష్ట్రాల్లో బంగారం ధరల్లో మార్పులు ఉంటాయి. దీంతో చెన్నై, బెంగళూరు, ఢిల్లీలో గోల్డ్ రేట్లలో స్వల్ప తేడా ఉన్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారంపై నిన్నటితో పోలిస్తే నేడు రూ.1300 తగ్గింది. ఇక విజయవాడ, విశాఖపట్నంలో ఇవే ధరలు ఉన్నాయి. అయితే రాష్ట్రాలు విధించే ట్యాక్స్‌లను బట్టి వేర్వేరు రాష్ట్రాల్లో బంగారం ధరల్లో మార్పులు ఉంటాయి. దీంతో చెన్నై, బెంగళూరు, ఢిల్లీలో గోల్డ్ రేట్లలో స్వల్ప తేడా ఉన్నాయి.ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,060గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,40,300 వద్ద కొనసాగుతోంది. ఇక బెంగళూరులో 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ రూ.1,51,750 వద్ద ప్రస్తుతం కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,39,100గా ఉంది. అటు ఢిల్లీలో కూడా బంగారం ధర రూ.1420 ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,060గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,40,300 వద్ద కొనసాగుతోంది. ఇక బెంగళూరులో 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ రూ.1,51,750 వద్ద ప్రస్తుతం కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,39,100గా ఉంది. అటు ఢిల్లీలో కూడా బంగారం ధర రూ.1420 తగ్గింది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.2.80 లక్షలుగా ఉంది. నిన్న ఈ ధర రూ.3 లక్షలుగా ఉంది. నిన్నటితో పోలిస్తే మంగళవారం కేజీ వెండిపై రూ.20 తగ్గింది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరులో కూడా కేజీ వెండి రూ.2.80 లక్షలుగా కొనసాగుతోంది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.2.80 లక్షలుగా ఉంది. నిన్న ఈ ధర రూ.3 లక్షలుగా ఉంది. నిన్నటితో పోలిస్తే మంగళవారం కేజీ వెండిపై రూ.20 తగ్గింది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరులో కూడా కేజీ వెండి రూ.2.80 లక్షలుగా కొనసాగుతోంది.

# ధోనీ కప్పు కొడితే కోటి రూపాయలు రోహిత్ కప్పు కొడితే కోటేశ్వరులు



క్రికెట్ అంటే భారత్‌లో కేవలం ఆట మాత్రమే కాదు, అదొక ఎమోషన్. ఈ ఆటలో గెలిస్తే వచ్చే క్రేజ్, గౌరవం మాటల్లో చెప్పలేం. కానీ ఆ విజయంతో పాటు వచ్చే ప్రైజ్ మనీ కూడా అంతే స్థాయిలో ఉంటుంది. తాజాగా 2024 టీ20 వరల్డ్ కప్ గెలిచిన రోహిత్ శర్మ సేనకు బీసీసీఐ ఏకంగా రూ.125 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. ఈ నేపథ్యంలో 18 ఏళ్ల క్రితం ధోనీ టీమిండియాకు తొలి వరల్డ్ కప్ అందించినప్పుడు ఎంత నగదు బహుమతి లభించిందో తెలుసుకుంటే కచ్చితంగా ఆశ్చర్యపోతారు.బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు. తన ఆటగాళ్లకు ఇచ్చే పారితోషికం విషయంలో బీసీసీఐ ఏమాత్రం వెనకాడదు. 2024 టీ20 వరల్డ్ కప్‌లో సౌతాఫ్రికాను ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచినప్పుడు, బోర్డు ఏకంగా రూ.125 కోట్లను జట్టు మొత్తానికి పంచింది. ఇందులో కేవలం 15 మంది ఆటగాళ్లే కాకుండా, రిజర్వ్ ప్లేయర్స్, కోచింగ్ స్టాఫ్, మెడికల్ టీమ్, సెలెక్టర్లు కూడా భాగస్వాములుగా ఉన్నారు. అయితే, 2007లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో టీమిండియా తొలి టీ20 వరల్డ్ కప్ గెలిచినప్పుడు వచ్చిన ప్రైజ్ మనీ దీనితో పోలిస్తే చాలా తక్కువ.2007లో యువ భారత్ సంచలనం సృష్టించినప్పుడు, బీసీసీఐ మొత్తం జట్టుకు కలిపి కేవలం రూ.12 కోట్లు మాత్రమే బహుమతిగా ఇచ్చింది. అంటే నేడు ఒక్కో ఆటగాడికి లభిస్తున్న రూ.5 కోట్లతో పోలిస్తే, అప్పుడు మొత్తం జట్టుకు లభించిన నగదు చాలా తక్కువని చెప్పవచ్చు. ఇక 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచినప్పుడు తొలుత ఒక్కో ఆటగాడికి కోటి రూపాయలు ప్రకటించగా, తర్వాత దానిని రూ.2 కోట్లకు పెంచారు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పుడు కూడా ప్రతి ఆటగాడికి కోటి రూపాయల చొప్పున నగదు లభించింది. కానీ 2024 నాటికి ఈ లెక్కలు పూర్తిగా మారిపోయాయి.రోహిత్ సేనలో ఎవరికి ఎంత దక్కింది? 2024 ప్రపంచకప్ విజేతలకు బీసీసీఐ పంపిణీ చేసిన రూ.125 కోట్ల వివరాలు ఇలా ఉన్నాయి:ప్రధాన ఆటగాళ్లు (15 మంది): ఒక్కొక్కరికి రూ.5 కోట్లు(మ్యాచులు ఆడని వారు కూడా ఇందుల ఉన్నారు).రిజర్వ్ ప్లేయర్స్ (నలుగురు ): ఒక్కొక్కరికి రూ.2.5 కోట్లు.హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్: రూ.5 కోట్లు.కోచింగ్ స్టాఫ్: ఒక్కొక్కరికి రూ.కోటి.సపోర్ట్ స్టాఫ్ (ఫిజియో, మెడికల్): ఒక్కొక్కరికి రూ.2 కోట్లు.సెలెక్టర్లు: ఒక్కొక్కరికి రూ.కోటి.ఈ గణాంకాలను బట్టి చూస్తే, భారత క్రికెట్ ఆదాయం ఎంత వేగంగా వృద్ధి చెందిందో అర్థమవుతుంది. స్పాన్సర్లు, టీవీ హక్కులు, ఐపీఎల్ వంటి లీగ్‌ల వల్ల బీసీసీఐ ఖజానా నిండిపోవడంతో ఆటగాళ్లకు కూడా భారీగా ప్రతిఫలం అందుతోంది. విజయానికి ఇచ్చే గౌరవం అప్పట్లోనూ ఇప్పట్లోనూ ఒకటే అయినప్పటికీ, ఆర్థికంగా మాత్రం ప్రస్తుత ఆటగాళ్లు చాలా అదృష్టవంతులని చెప్పాలి.

# సామాన్యులకు బ్యాడ్‌న్యూస్ ఒకేసారి పెరిగిన వంటనూనె, పప్పుల ధరలు



సామాన్యులకు షాక్ తగిలింది. ఇంట్లోకి అవసరమయ్యే నిత్యావసర వస్తువుల ధరలు క్రమక్రమంగా పెరిగిపోతున్నాయి. వంటింట్లోకి అవసరమయ్యే సరుకుల ధరలు అనూహ్య రీతిలో పెరుగుతూ వస్తోన్నాయి. దీంతో సామాన్యులపై అధిక భారం పడుతుండటంతో ఇంటి ఖర్చు పెరుగుతున్నాయి. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవారికి ఇది బ్యాడ్‌న్యూస్‌గానే చెప్పవచ్చు. తాజాగా వంటనూనె, పప్పుల ధరలు ఆమాతం పెరుగుదలను నమోదు చేశాయి. నెల రోజుల్లో లీటర్‌కు 50 రూపాయల మేర పెరిగింది. ధరలు పెరగడంతో నూనె తయారీ కంపెనీలు ప్యాకెట్ల సైజులో మార్పులు చేస్తున్నాయి.వంట నూనె ధరలు ఇలా.-ప్రస్తుతం లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర రూ. 167 వద్ద కొనసాగుతోంది. జనవరి ప్రారంభంలో ఈ ధర రూ.150గా ఉంది

-ఇక వేరుశెనగ నూనె ప్రస్తుతం రూ.180గా ఉంది. గత నెలలో రూ.160కే లభించింది. దీనిపై రూ.20 పెరిగింది

-ఇక పామాయిల్ 850 గ్రాముల ప్యాకెట్ ధర ఇప్పుడు మార్కెట్లో రూ.120 వద్ద కొనసాగుతోంది. గత నెలలో రూ.110గా ఉండేది

-కంపెనీలను బట్టి నూనె ధరల్లో మార్పులు ఉంటాయి

-ధరలు పెరుగుతుండంతో కంపెనీలు ప్యాకెట్ల సైజును తగ్గించి విక్రయిస్తున్నాయి

-లీటర్ ప్యాకెట్‌కు బదులు 910,850,800 గ్రాముల ప్యాకెట్లను విక్రయిస్తున్నాయి

పెరిగిన పప్పుల ధరలు-కేజీ కంది పప్పు ప్రస్తుతం మార్కెట్లో రూ.130 పలుకుతోంది. గత నెలలో రూ.110కే దొరికింది

-మినపప్పు ధరలు రూ.20 మేర పెరిగాయి-వేరుశనగ పలుకులు వారం రోజుల క్రితం కేజీ రూ.140కి లభించగా.. ఇప్పుడు రూ.200 పలుకుతున్నాయి.-ఇక ఎండుమిర్చి వారం రోజుల క్రితం కిలో రూ.240కి దొరకగా.. ఇప్పుడు రూ.300కి పెరిగింది.

-ఇంట్లోకి రోజు అవసరమయ్యే వంటనూనె, పప్పుల ధరలు పెరగడంతో సామాన్యులు షాక్ అవుతున్నాయి.-ప్రస్తుతం పండుగల సీన్ లేనప్పటికీ.. ధరలు పెరుగడం గమనార్హంకూరగాయల ధరలు..ఇక హైదరాబాద్‌లోని పటాన్‌చెర్వు మార్కెట్ యార్డులో కేజీ టమాట రూ.20, బీర రూ.50, బెండకాయ రూ.30, వంకాయ రూ.20, క్యాలీఫ్లవర్ రూ.30, క్యారెట్ రూ.30, దొండకాయ రూ.60, బీన్స్ రూ.30గా ఉన్నాయి. ఇక కిలో మిర్చి రూ.60, ఉల్లిపాయ రూ.30, సొరకాయ రూ.20, బీట్ రూట్ రూ.30, క్యాప్సికం రూ.50గా ఉన్నాయి.

# ఆస్ట్రేలియాకు మరో బ్యాడ్‌న్యూస్ టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందే మరో ప్లేయర్ ఔట్




ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే టీ20 ప్రపంచ కప్ కోసం ఆస్ట్రేలియా 15 మంది సభ్యుల బలమైన జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పదిహేను మంది సభ్యులలో జోష్ హేజిల్‌వుడ్ కూడా ఉన్నాడు. అయితే, అతను పూర్తిగా ఫిట్‌గా లేడని వార్తలు వచ్చాయి.దీని అర్థం జోష్ హాజిల్‌వుడ్ టీ20 ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. అతను తొడ కండరాల గాయంతో బాధప డుతున్నాడు. పూర్తిగా కోలుకోవడానికి ఇంకాస్త సమయం పడుతుందని వార్తలు వినిపిస్తున్నాయి.దీని అర్థం జోష్ హాజిల్‌వుడ్ టీ20 ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. అతను తొడ కండరాల గాయంతో బాధపడుతున్నాడు. పూర్తిగా కోలుకో వడానికి ఇంకాస్త సమయం పడుతుందని వార్తలు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో ఆస్ట్రేలియా జట్టు ప్రారంభ మ్యాచ్‌లలో జోష్ హాజిల్‌వుడ్ మైదానంలో ఉండకపోవడం ఖాయమైంది. అయితే, అతను సూపర్-8 మ్యాచ్‌లలో కనిపించడు. ఎందుకంటే, రెండవ రౌండ్ మ్యాచ్‌లు ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభమవుతాయి. అప్పటికి, జోష్ హాజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సాధిస్తాడని ఆస్ట్రేలియా భావిస్తోంది. అందువల్ల, రెండవ రౌండ్‌లో హాజిల్‌వుడ్ మైదానంలోకి అడుగుపెట్టవచ్చు.ఈ క్రమంలో ఆస్ట్రేలియా జట్టు ప్రారంభ మ్యాచ్‌లలో జోష్ హాజిల్‌వుడ్ మైదానంలో ఉండకపోవడం ఖాయమైంది. అయితే, అతను సూపర్-8 మ్యాచ్‌లలో కనిపించడు. ఎందుకంటే, రెండవ రౌండ్ మ్యాచ్‌లు ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభమవుతాయి. అప్పటికి, జోష్ హాజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సాధిస్తాడని ఆస్ట్రేలియా భావిస్తోంది. అందువల్ల, రెండవ రౌండ్‌లో హాజిల్‌వుడ్ మైదానంలోకి అడుగుపెట్టవచ్చు.మరోవైపు, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా పాట్ కమ్మిన్స్ ఇప్పటికే టీ20 ప్రపంచ కప్‌నకు దూరమయ్యాడు. నడుము నొప్పితో బాధపడుతున్న కమ్మిన్స్ ఇంకా కోలుకోలేదు. అందుకే, అతన్ని టీ20 ప్రపంచ కప్ జట్టులో చేర్చలేదు. అతని స్థానంలో ఎడమచేతి వాటం పేసర్ బెన్ ద్వార్షుయిస్‌ను ఎంపిక చేశారు.మరోవైపు, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా పాట్ కమ్మిన్స్ ఇప్పటికే టీ20 ప్రపంచ కప్‌నకు దూరమయ్యాడు. నడుము నొప్పితో బాధపడుతున్న కమ్మిన్స్ ఇంకా కోలుకోలేదు. అందుకే, అతన్ని టీ20 ప్రపంచ కప్ జట్టులో చేర్చలేదు. అతని స్థానంలో ఎడమచేతి వాటం పేసర్ బెన్ ద్వార్షుయిస్‌ను ఎంపిక చేశారు.టీ20 ప్రపంచ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాట్ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ రెన్షా, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.టీ20 ప్రపంచ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాట్ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ రెన్షా, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# ఇది కదా కావాల్సింది భారత్-అమెరికా డీల్ ఎఫెక్ట్ భారీ లాభాల్లో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్లు





వాణిజ్యరంగంలో మోదీ సర్కార్‌కు అతిపెద్ద విజయం దక్కింది. వారం రోజుల్లో రెండు చరిత్రాత్మక డీల్స్ కుదుర్చుకుంది భారత్. గతవారం యూరోపియన్ యూనియన్‌తో మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌పై భారత్ సంతకాలు చేసింది. ఈుఖ డీల్ తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిగివచ్చారు... భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆయనే ముందుకొచ్చారు. భారత్‌పై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది అమెరికా... 2 విడతలుగా విధించిన చెరో 25 శాతం ప్రతీకార సుంకాల్లో కీలకమార్పులు చేసింది. రష్యా ఆయిల్ కొనుగోళ్లపై విధించిన 25 శాతం సుంకం ఎత్తేసింది అమెరికా. మరో విడతలో 25 శాతం సుంకాన్ని 18 శాతానికి పరిమితం చేసింది... అమెరికా సుంకాలు భారీగా తగ్గడంతో భారత ఎగుమతులకు మళ్లీ గిరాకీ మొదలవుతుంది. అయితే భారత్ కూడా తమ వస్తువులపై సుంకాలను తొలగిస్తుందని ట్రంప్ తన పోస్ట్‌లో చెప్పుకున్నారు. ఇందులో భాగంగా అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయం, బొగ్గును భారత్ కొనుగోలు చేస్తుందని ట్రంప్ వివరించారు. వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ ప్రకటనను స్వాగతించారు ప్రధాని మోదీ.. అమెరికా వస్తువులపై భారత్ సుంకాలను తొలగిస్తుందన్న ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించలేదు. 140 కోట్లమంది భారతీయుల తరపున ట్రంప్‌కి ధన్యవాదాలు తెలిపారు మోదీ.. రెండుపెద్ద ఆర్థికవ్యవస్థలు, రెండు అతిపెద్ద ప్రజాస్వామిక దేశాలు కలిసి పనిచేస్తే అపారమైన అవకాశాలతో పరస్పర ప్రయోజనాలు కలుగుతాయన్నారు మోదీ.భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో మార్కెట్లలో జోష్‌భారత్-అమెరికా ట్రేడ్ డీల్ ప్రకటన తర్వాత స్టాక్‌మార్కెట్లలో జోష్ కనిపిస్తోంది. భారీ లాభాల్లో దేశీయ స్టాక్‌మార్కెట్లు కొనసాగుతున్నాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే బుల్స్ జోరు కనిపించింది. 2300 పాయింట్లకు పైగా లాభంలో సెన్సెక్స్ సూచీ ట్రేడవుతోంది. 700 పాయింట్లకు పైగా లాభంలో నిఫ్టీ కొనసాగుతోంది. భారత్‌తోపాటు ఆసియా దేశాల మార్కెట్లు లాభాల బాటలో కొనసాగుతున్నాయి.ఈ డీల్ ప్రభావంతో భారీగా బలపడింది రూపాయి విలువ. డాలర్‌తో పోల్చితే 1.2 శాతం బలపడింది భారత కరెన్సీ. 90 రూపాయల 40 పైసల దగ్గర డాలర్ మారకం ట్రేడవుతోంది. అంతేకాకుండా.. బంగారం, వెండి ధరలు కూడా భారీగా పడిపోయాయి.. దీంతో ఇన్వెస్టర్లలో ఆసక్తి పెరిగింది.

## అనుపమ వద్దు.. ఆ టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను పెళ్లి చేసుకుంటా..టున్నారు.



సినిమాల్లోకి రాకముందే తన యాటిట్యూడ్‌తో 'యాటిట్యూడ్ స్టార్' అనే పేరు తెచ్చుకున్నాడు ఈటీవీ ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్. హీరోగా పరిచయమైన మొదటి సినిమాతో అతని నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఫైట్స్, డ్యాన్స్ లు బాగా చేశాడని ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న చంద్రహాస్ ఇప్పుడు రెండో సినిమాతో మన ముందుకు వస్తున్నాడు. అతను నటించిన 'బరాబర్ ప్రేమిస్తా' మూవీ విడుదలకు సిద్ధంగా ఉంది. దీంతో ఈ సినిమా ప్రమోషన్లలో చిత్ర బృందం బిజీ బిజీగా ఉంటోంది. హీరో చంద్ర హాస్ కూడా వరుసగా ఇంటర్వ్యూలకు హాజరవుతున్నాడు. పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ పరంగా తన గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడు. ఈ క్రమంలోనే ఒక ఇంటర్వ్యూలో చంద్రహాస్ చేసిన కొన్ని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఇంటర్వ్యూలో యాంకర్ అరియానా హీరోతో ఒక సరదా ప్రశ్న అడుగుతుంది. హీరోయిన్లు అనుపమ పరమేశ్వరన్, మృణాల్ ఠాకూర్, శ్రీలీల ఫొటోలను చూపించి .. 'వీరిలో ఒకరిని రిజెక్ట్ చేయండి, ఒకరితో డేట్‌కు వెళ్లండి, మరొకరిని పెళ్లి చేసుకోండి' అని ఎవరిని ఎంచుకుంటారు? అని అ డిగింది. ఈ ప్రశ్నకు చంద్రహాస్ ఇచ్చిన సమాధానమే ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. 'అనుపమ పరమేశ్వరన్‌ను రిజెక్ట్ చేస్తాను' అని ఈ యాటిట్యూడ్ స్టార్ ఇచ్చిన ఆన్సర్ కు అరియానా కూడా ఆశ్చర్యపోయింది. ఆ తరువాత చంద్రహాస్ కొనసాగిస్తూ.. 'మృణాల్ ఠాకూర్ చాలా పద్ధతిగా, అందంగా ఉంటుంది కాబట్టి ఆమెతో డేట్‌కు వెళ్తాను. ఇక శ్రీలీలను పెళ్లి చేసుకుంటాను' అని చెప్పాడు. ఇలా చంద్రహాస్– అరియానా ల ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియో క్లిప్ ఇప్పుడు నెట్టింట బాగా వైరలవుతోంది. సరదాకే ఈ మాటలు చెప్పినప్పటికీ నెటిజన్లు మాత్రం అతనిని భారీగా ట్రోలింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా అనుపమ ఫ్యాన్స్ ఈ హీరోను ఆడేసుకుం

## ఓటీటీలోకి మన శంకరవరప్రసాద్ గారు మెగాస్టార్ బ్లాక్ బస్టర్ మూవీ స్ట్రీమింగ్ ఎక్కడంటే?




మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన సినిమా 'మన శంకరవప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. రిలీజై మూడు వారాలు గడుస్తున్నా ఈ మూవీకి ఇప్పటికీ మంచి కలెక్షన్లు వస్తున్నాయి. చిరంజీవి మార్క్ కామెడీ, డ్యాన్స్ లు, ఫైట్స్ కు తోడు అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్ టైన్మెంట్ ఈ సినిమాకు భారీ వసూళ్లు తెచ్చిపెట్టాయి. ఇప్పటికే ఈ సినిమాకు రూ. 350 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. తద్వారా రీజినల్ సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన మూవీగా 'మన శంకరవప్రసాద్ గారు' రికార్డుల కెక్కింది. థియేటర్లలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలోనూ చూడాలని చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మెగా మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది.'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ 5 సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11 నుంచి ఈ మెగా మూవీని ఓటీటీ స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఇది రూమర్ అయినప్పటికీ మెగాస్టార్ బ్లాక్ బస్టర్ మూవీ ఫిబ్రవరి రెండో వారంలో ఓటీటీ స్ట్రీమింగ్ పక్కా అని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై ఓ అధికారిక ప్రకటన రానుందని టాక్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించి ఈ సినిమాలోలేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో మెరిశాడు. క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు వివిధ పాత్రల్లో మెరిశారు. ఈ సినిమాకు భీమ్స్ స్వరాలు సమకూర్చారు.

## చెయ్యి పట్టి నడిపిస్తావా గుండెల్లో దాచుకుంటాను.



అందాల ముద్దుగుమ్మ దివి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బిగ్ బాస్ ద్వారా మంచి పాపులారిటీ సంపాదించుకున్న ఈ చిన్నది, నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది.అందాల ముద్దుగుమ్మ దివి వద్త్య త గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందానికి పెట్టిది పేరు ఈ చిన్నది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్ట్?వ్‌గా ఉంటూ తన అందచందాలతో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ చీరలో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది.అందాల ముద్దుగుమ్మ దివి వద్త్య త గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందానికి పెట్టిది పేరు ఈ చిన్నది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్ట్?వ్‌గా ఉంటూ తన అందచందాలతో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ చీరలో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసిందిటాలీవుడ్ నటి అందాల ముద్దుగుమ్మ దివి వద్త్య త గురించి ఎంత చెప్పినా తక్కువే. మోడలింగ్‌తో తన కెరీర్ ను ప్రారంభించి, సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ నటి అందాల ముద్దుగుమ్మ దివి వద్త్య త గురించి ఎంత చెప్పినా తక్కువే. మోడలింగ్‌తో తన కెరీర్ ను ప్రారంభించి, సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. చాలా సినిమాల్లో నటించి మెప్పించింది.ముఖ్యంగా మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాతో తెలుగు వెండితెర పైకి అడుగు పెట్టింది. ఈ మూవీలో మహేష్ బాబు స్నేహితురాలిగా నటించి, తన నటనతో ఆకట్టుకుంది. కనిపించింది చిన్న పాత్రలో అయినా అందరినీ తన వైపుకు తిప్పుకుంది ఈ బ్యూటీ.ముఖ్యంగా మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాతో తెలుగు వెండితెర పైకి అడుగు పెట్టింది. ఈ మూవీలో మహేష్ బాబు స్నేహితురాలిగా నటించి, తన నటనతో ఆకట్టుకుంది. కనిపించింది చిన్న పాత్రలో అయినా అందరినీ తన వైపుకు తిప్పుకుంది ఈ బ్యూటీ.ఇక తర్వాత తెలుగు బిగ్ బాస్ సీజన్ 4లోకి అడుగు పెట్టి విపరీతమైన పాపులారిటీ సొంతం చేసుకుంది. హౌస్‌లో తన ఆటతీరు, అంద చందాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అమ్మ డుకు అవకాశాలు తలుపు తట్టినవి, గాడ్ ఫాదర్ సినిమాలో నటించే ఛాన్స్ కొట్టేసింది. అంతే కాకుండా చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి మెప్పించింది. ఇక ఈ బ్యూటీ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది.ఇక తర్వాత తెలుగు బిగ్ బాస్ సీజన్ 4లోకి అడుగు పెట్టి విపరీతమైన పాపులారిటీ సొంతం చేసుకుంది. హౌస్‌లో తన ఆటతీరు, అంద చందాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అమ్మ డుకు అవకాశాలు తలుపు తట్టినవి, గాడ్ ఫాదర్ సినిమాలో నటించే ఛాన్స్ కొట్టేసింది. అంతే కాకుండా చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి మెప్పించింది. ఇక ఈ బ్యూటీ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేస్తూ.. చెయ్యి పట్టి నడిపిస్తావా..గుండెల్లో దాచుకుంటాను.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక వీటిని చూసిన వారందరూ, దివి ఎదురు చూపులు ఎవరి కోసమో.. అంటూ కామెంట్స్ చేస్తున్నారుఈ బ్లాక్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేస్తూ.. చెయ్యి పట్టి నడిపిస్తావా..గుండెల్లో దాచుకుంటాను.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక వీటిని చూసిన వారందరూ, దివి ఎదురు చూపులు ఎవరి కోసమో.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## తల్లైనా తరగని అందం వైట్ డ్రెస్‌లో శ్రియా



టాలీవుడ్ సీనియర్ నటి శ్రియా శరణ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. తల్లైనా తరగని అందంతో కుర్ర హీరోయిన్‌లకు గట్టి పోటీని ఇస్తుంది. రోజు రోజుకు గ్లామర్ పెంచుతూ, కుర్ర కారుకు చెమటలు పట్టిస్తుంది. తాజాగా ఈ చిన్నది వైట్ డ్రెస్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అవి నెటిజన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి.అందాల ముద్దుగుమ్మ శ్రియా శరణ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. తన అందం, అభినయంతో ఎంతో మంది మదిని దోచుకుంది. అందాల ముద్దుగుమ్మ శ్రియా శరణ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. తన అందం, అభినయంతో ఎంతో మంది మదిని దోచుకుంది.ఒకప్పుడు టాలీవుడ్‌లో వరస సినిమాలు చేస్తూ , తన హవా కొనసాగించింది. వరసగా స్టార్ హీరోల సరసన నటించి, తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, ఇలా చాలా మంది హీరోల సరసన నటించి మెప్పించింది.ఒకప్పుడు టాలీవుడ్‌లో వరస సినిమాలు చేస్తూ , తన హవా కొనసాగించింది. వరసగా స్టార్ హీరోల సరసన నటించి, తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, ఇలా చాలా మంది హీరోల సరసన నటించి మెప్పించింది.ఇక కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉండగానే ఈ బ్యూటీ వివాహం చేసుకొని, కరోనా సమయంలో పాపకు జన్మనిచ్చింది. వివాహం, పాపకు జన్మనిచ్చిన తర్వాత ఈ నటి ఇండస్ట్రీకి దూరమైంది. కొంత కాలం పాటు తన ఫ్యామిలీకే సమయం కేటాయించి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపింది.ఇక కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉండగానే ఈ బ్యూటీ వివాహం చేసుకొని, కరోనా సమయంలో పాపకు జన్మనిచ్చింది. వివాహం, పాపకు జన్మనిచ్చిన తర్వాత ఈ నటి ఇండస్ట్రీకి దూరమైంది. కొంత కాలం పాటు తన ఫ్యామిలీకే సమయం కేటాయించి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపింది.ఈ మధ్య కాలంలోనే సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసి, మళ్లీ తన అభిమానులను ఎంటర్ టైన్ చేస్తుంది. రీసెంట్‌గా మిరాయి సినిమాలో ఈ ముద్దుగుమ్మ నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఈ అమ్మడు పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ మధ్య కాలంలోనే సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసి, మళ్లీ తన అభిమానులను ఎంటర్ టైన్ చేస్తుంది. రీసెంట్‌గా మిరాయి సినిమాలో ఈ ముద్దుగుమ్మ నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఈ అమ్మడు పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు తెలుస్తోంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా వైట్ కలర్ ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి,ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా వైట్ కలర్ ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి,

## మనం మూవీకి కథ రాసేటప్పుడు నాగార్జున ఒక మాట అన్నారు



టాలీవుడ్ నటుడు, రచయిత హర్షవర్ధన్ మనం సినిమా స్టోరీ వెనుక జరిగిన పలు ఆసక్తికర సంఘటనలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నాడు. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక మైలురాయిగా నిలిచిన మనం సినిమా కోసం మూడు తరాల కథను కలిపి రాయడం ఒక పెద్ద సవాలని అతడు పేర్కొన్నాడు. ఈ కథలో చిన్న మార్పు చేసినా కూడా క్లంజీగా మారే అవకాశం ఉన్నప్పటికీ, దర్శకుడు విక్రమ్ కుమార్ తనపై పెట్టుకున్న నమ్మకంతోనే ఇది సాధ్యమైందని హర్షవర్ధన్ తెలిపాడు. తాను అప్పటికి పెద్దగా పేరున్న రచయిత కాదని, గుండె జారి గల్లంతయ్యిందే సినిమా ఇంకా విడుదల కాకముందే విక్రమ్ కుమార్ మనం కోసం తనను సంప్రదించాడన్నాడు.అక్కినేని నాగేశ్వరరావు చివరి సినిమా కావడంతో, నాగార్జున స్క్రిప్ట్ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అద్భుతమైన కథ రావాలని ఆశించారు. ఈ కథను సాధారణ ప్రేక్షకులకు సైతం "స్పూన్ ఫీడింగ్" లాగా అర్థమయ్యేలా సింపుల్ చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని హర్షవర్ధన్ వివరించాడు. సహజత్వానికి, రియలిస్టిక్ సంభాషణలకు ప్రాధాన్యత ఇవ్వడం తన అలవాటుగా మారిందని, ఇది నటుడిగా, రచయితగా తన విజయానికి కారణమన్నాడు. మనం రచన సమయంలో దర్శకుడు విక్రమ్ కుమార్ తెలుగు భాష పట్ల చూపించిన అభిమానం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని హర్షవర్ధన్ గుర్తుచేసుకున్నాడు.తాను రాసిన స్క్రిప్ట్‌లో ఇంగ్లీష్ పదాలు ఉన్నా, విక్రమ్ కుమార్ వాటిని తెలుగులోకి మార్చమని పట్టుబట్టేవాడని, ఇది తనకు మరింత స్వేచ్ఛను, ఉత్సాహాన్ని ఇచ్చిందన్నాడు. నాగేశ్వరరావు చిన్ననాటి కథకు తాను వాడిన భాషకు లభించిన అభినందనలు మరచిపోలేనివని తెలిపాడు. రచయితగా గుండె జారి గల్లంతయ్యిందే, మనం వంటి చిత్రాలలో తనకు పూర్తి స్వేచ్ఛ లభించిందని హర్ష వర్ధన్ పేర్కొన్నాడు. ప్రతి సీన్ కొత్తగా, ఊహించని విధంగా, ట్విస్ట్‌లు, టర్న్‌లతో ఉండాలని తాను కోరుకుంటానని, లేకపోతే ప్రేక్షకులు బోర్ ఫీల్ అవుతారని అభిప్రాయపడ్డాడు.




తొలి చిత్రంతోనే నటిగా పాపులర్ అయ్యింది ఫరియా అబ్దుల్లా. చిట్టి పాత్రతో తెలుగు అడియన్స్ హృదయాలను దొచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు తెగ వైరలవుతున్నాయి. మెరూన్ కలర్ చీరకట్టులో మరింత అందంగా కనిపిస్తుంది .ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జాతిరత్నాలు సినిమాతో తెలుగు తెరకు నటిగా పరిచయమైంది. తొలి చిత్రంతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. అందం, అభియనతో తెలుగు ప్రేక్షకుల మనసులు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జాతిరత్నాలు సినిమాతో తెలుగు తెరకు నటిగా పరిచయమైంది. తొలి చిత్రంతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. అందం, అభియనతో తెలుగు ప్రేక్షకుల మనసులు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ.ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. అలాగే అటు సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తుంది. ఈ అమ్మడు ఎప్పుడూ హైట్ కారణంగానే వార్తలలో నిలుస్తుంది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. అలాగే అటు సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తుంది. ఈ అమ్మడు ఎప్పుడూ హైట్ కారణంగానే వార్తలలో నిలుస్తుంది.అటు హీరోయిన్ గా.. ఇటు స్పెషల్ పాటలతో మరింత పాపులర్ అయ్యింది. ప్రస్తుతం తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు చిత్రంలో స్పెషల్ రోల్చున్నట్లు సమాచారం. ఇందులో పల్లెటూరి అమ్మాయి పాత్రలో ఫరియా కనిపించడమే కాకుండా అద్భుతమైన నటనతో మెప్పించనుందట.అటు హీరోయిన్ గా.. ఇటు స్పెషల్ పాటలతో మరింత పాపులర్ అయ్యింది. ప్రస్తుతం తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు చిత్రంలో స్పెషల్ రోల్చున్నట్లు కలర్ చీరకట్టులో చేతిలో గులాబీ పట్టుకుని ముసి ముసి నవ్వులతో ఫాలోవర్స్ హృదయాలను దోచుకుంటుంది. బ్లూ అండ్ ఆరెంజ్ కాంబోలో ఉన్న ప్లెయిన్ శారీలో కాటుక కళ్లతో మరింత అందంగా కనిపిస్తుంది ఈ అమ్మడు. తాజాగా మెరూన్ కలర్ చీరకట్టులో చేతిలో గులాబీ పట్టుకుని ముసి ముసి నవ్వులతో ఫాలోవర్స్ హృదయాలను దోచుకుంటుంది. బ్లూ అండ్ ఆరెంజ్ కాంబోలో ఉన్న ప్లెయిన్ శారీలో కాటుక కళ్లతో మరింత అందంగా

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794